క్లుప్తంగా

సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపికైన ప్రశాంత్‌కు సన్మానం



ప్రశాంత్‌ను సన్మానిస్తున్న స్నేహితులు

నాగారం : మండల కేంద్రానికి చెందిన కన్నెబోయిన ప్రశాంత్ సీఐఎస్ఎఫ్ (సెంట్రల్ ఇండస్ట్రీస్ సెక్యూరిటీ ఫోర్స్) కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా గురువారం తోటి స్నేహితులు, గ్రామస్తులు ప్రశాంత్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కన్నెబోయిన శ్రవణ్‌కుమార్, మహేష్, సతీష్, లక్ష్మణ్, హరీష్, నాగరాజు, లింగస్వామి, శశాంక్, సాయి, గ్రామస్తులు ఉన్నారు.

జనగర్జన సభను విజయవంతం చేయాలి

తిరుమలగిరి (తుంగతుర్తి) : సూర్యాపేట పట్టణంలో నేడు బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే జనగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడెం రామచంద్రయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బహిరంగ సభకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా హాజరవుతారని, మండలం నుంచి 5వేల మంది కార్యకర్తలు, ప్రజలు బహిరంగ సభకు తరలివెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు పట్టణ అధ్యక్షులు సీహెచ్.హన్మంతుయాదవ్, సహాయకులు దీన్‌దయాళ్, ఎం.యాదగిరి, సంతోష్‌నాయక్, ఉప్పలయ్య, యాకస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, జ్యోతి, మంజుల పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

ఆత్మకూర్ (ఎస్) : విద్యుదాఘాతంతో ఓ గేదె మృతి చెందింది. ఈ సంఘటన గురువారం మండల పరిధిలోని కోటపహాడ్‌లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుదురుపాక సంతోష్ గేదె బుధవారం రాత్రి ఇంట్లో నుంచి తప్పిపోయింది. తెల్లవారుజామున అదే గ్రామానికి చెందిన కొచ్చెర్ల రవి వ్యవసాయ బావి వద్ద మేత మేస్తూ విద్యుత్ తీగలకు తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడిక్కడే మృతిచెందింది. గేదె విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని బాధిత రైతు వాపోయాడు.

బీఎల్ఎఫ్‌ను గెలిపిస్తే ఇంటర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటు

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గంలో బీఎల్ఎఫ్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేస్తామని బీఎల్ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఈదురు వీరపాపయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు లేక పేద విద్యార్థులు ఉన్నత చదువులకు ఇబ్బంది పడుతున్నారని, అలాగే ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటామని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. అలాగే అన్ని మండల కేంద్రాల్లో బస్‌షెల్టర్‌లు, మరుగుదొడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు.

ఘనంగా దుర్గామాత శోభాయాత్ర



శోభాయాత్రలో పాల్గొన్న నిర్వాహకులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 9రోజులు పూజలు అందుకున్న అమ్మవారిని గురువారం ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించి పుర వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి స్థానిక చెరువులో దుర్గాదేవి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

తాళాలు వేసిన ఇళ్లలో చోరీ

మోతె: మండల పరిధిలో కరక్కాయలగూడెం గ్రామంలో బుధవారం తాళాలు వేసిన ఇళ్లలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీ పాల్పడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన జంపాల సత్యం, అంగన్‌వాడీ టీచర్ పద్మ తమ ఇళ్లకు తాళాలు వేసి వారి వారి పనులకు వెళ్లడాన్ని గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి సత్యం ఇంట్లో రూ.5వేల నగదు, బంగారు చెవి దిద్దులు దొంగిలించారు. అదే విధంగా అంగన్‌వాడీ టీచర్ పద్మ ఇంట్లో బీరువాలో దాచుకున్న రూ.20వేల నగదు, పది తులాల బంగారు నగలు దోచుకెళ్లారు. బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కోదాడను గంజాయికి అడ్డాగా మార్చారు

కోదాడ : ప్రశాంతంగా ఉన్న కోదాడను అధికార బీఆర్ఎస్ నేతలు తమ స్వలాభం కోసం గంజాయికి అడ్డాగా మార్చారని కోదాడ బీఎస్పీ అభ్యర్థి పిల్లుట్ల శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం కోదాడలోని బీఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజనులంతా ఏకమై తనను గెలిపించాలని కోరారు.

వాడిపోతున్న పత్తిచేలు

- వేసవిని తలపిస్తున్న ఎండలు
- వర్షాలు కురవక ఎండుతున్న పంటలు
- ఆందోళనలో అన్నదాతలు



సింగారెడ్డిపాలెంలో ఎండలకు వాడిపోతున్న పత్తి పంట

పెన్‌పహాడ్ : వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగుచేసిన పత్తి పంటలు వర్షాలు లేక ప్రస్తుతం వాడిపోతున్నాయి. భూమిని నమ్ముకుని దేవుడిపై భారం వేసి పంట బాగా సాగుకావాలని రైతన్న అరుగాలం కష్టపడుతున్నా అందుకు వరుణుడు కరుణించకపోవడంతో ప్రస్తుతం మండలంలో పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి ఈసారి ఢోకా లేదని, పంట చేతికి వస్తుందని, అప్పులన్నీ తీరుతాయని అనుకుంటుండగా, విపరీతమైన ఎండలకు కళ్లముందే పత్తి పంట వాడిపోతుంటే చేసేదిలేక దిక్కుతోచని స్థితిలో ఉంటున్నారు.

ఎండలతో వాడుతున్న చేలు..

ఈ సంవత్సరం పత్తి పంట మెరుగ్గా ఉందని సంబరపడిన రైతన్నకు వర్షాలు లేక ఎండిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. వేసవిని తలపించేలా ఎండలు కొట్టడంతో పత్తి పంట రోజురోజుకు వాడిపోయి కాయ కూడా ఎదుగుదల లేక నిలిచిపోయిందని వాపోతున్నారు. నీటి కొరత ఉన్న రైతులు ప్రధానంగా ఆరుతడి పంటలపైనే ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నారు. ఇందులో ప్రధానంగా పత్తి, కంది ఇతర పంటలపై ఎక్కువ దృష్టి పెట్టారు. మండలంలో పత్తి 3200ఎకరాల్లో సాగు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ సంవత్సరం వర్షాకాలం ప్రారంభంలో అనుకూలంగా ఉన్న వర్షాలు ఈ మధ్యకాలంలో మొఖం చాటేయడంతో కాతకాయ దశకు రావడంతో భూమిలో నీరు సరిపోక చెట్లన్నీ వాడిపోతున్నాయి. నేడు, రేపో వర్షం వస్తే పత్తి పంటకు అనుకూలమని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

సాళ్లు దున్నుతున్న రైతులు..

వర్షం వస్తే పత్తి పంటలో నీరు నిల్వ ఉండేందుకు వీలుగా కొంతమంది రైతులు నాగళ్లతో పత్తిసాళ్లు దున్నుతున్నారు. మరికొంత మంది రైతులు నీటి సౌకర్యం ఉండగా పత్తి పంటకు నీరు పట్టి కొంత పంటను కాపాడే ప్రయత్నం చేసుకుంటున్నారు. కానీ పూర్తిగా నీటి సౌకర్యం లేని రైతులు దేవుడిపైనే భారం వేసి వర్షం కోసం ఎదురుచూస్తున్నారు.

ఎండ తీవ్రతతో ఎదుగుదల లేదు



ఈ సమయంలో పత్తి పంటకు వర్షం చాలా అవసరం. వేలాది రూపాయలు పెట్టుబడులతో పత్తి సాగు చేస్తున్నాం. నాకున్న 10ఎకరాల్లో సాగు చేసిన పంటకు నీరు లేక ఎండ తీవ్రతతో ఎదుగుదల లేక వాడిపోతోంది. ఇలాగే మరో 10రోజులు ఉంటే రైతన్నలకు కష్టకాలమే.

– పేర్ల వెంకన్న, రైతు, సింగారెడ్డిపాలెం

చలితో ఎదుగుదల ఉంటుంది



ప్రస్తుతం పరిస్థితుల్లో వర్షాలు చాలా అవసరం. కానీ గత 2, 3రోజులుగా చలి పెరిగింది. ఇలాగే ఉంటే పత్తి పంటకు ఎలాంటి నష్టం వాట్లిదు. మరో 10రోజుల పాటు రేగడి నెలలో సాగుచేస్తున్న పత్తి పంటకు ఇబ్బందులు ఉండవు. చలితో ఎదుగుదల ఉంటుంది.

– బి.కృష్ణసందీప్, మండల వ్యవసాయ అధికారి

ఓటమి భయంతోనే బీఆర్ఎస్ దాడులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి

మద్దిరాల: బీఆర్ఎస్ నాయకులు ఓటమి భయంతోనే వారిని ప్రశ్నించిన ప్రజలపై దాడులు చేస్తున్నారని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. మద్దిరాల మండలంలోని గోరెంట్ల గ్రామంలో ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌ను గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పాల్వాయి కవిత పలు పథకాల అమలుపై ప్రశ్నించగా.. బీఆర్ఎస్ కార్యకర్తలు కవితతో పాటు ఆమె కుమారుడు, ఆమె వెంట ఉన్న బద్దం వంశీ, శ్రీధర్, మల్లేష్‌ను కర్రలతో కొట్టారు. గురువారం వారిని పిడమర్తి రవి పరామర్శించి మాట్లాడారు. ఒక దళిత ఎమ్మెల్యే అయి ఉండి దళిత మహిళపై దాడి చేయిచడం అమానుషమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ప్రశ్నించే హక్కు ఉంటుందని అంత మాత్రన వారిపై దాడి చేయడం సరికాదని అన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని, రౌడీలతో గ్రామ ప్రజలపై దాడి చేస్తున్నారని మండిపడ్డారు. మరో నెల రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలు సమయమనం పాటించాలని, కాలమే వారికి తగిన గుణపాఠం చెబుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, పాక అమృత మల్లు, మండల నాయకులు సంగని విద్యాసాగర్, పాల్వాయి కవిత, బద్దం వంశీరెడ్డి, కోడి కుమార్ యాదవ్, రాంమూర్తి, మామునూరి ఉపేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు తాళ్లపెల్లి కంఠం, సోమనర్సయ్య, బద్దం మోహన్‌రెడ్డి, సాయి, మల్లేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల దాడిపై ఖండన

నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం కంటే ఎక్కువ ప్రజలపై దాడులు చేస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గోరెంట్ల గ్రామంలో పలువురిపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ప్రశ్నించే హక్కు ఉంటుందని దానికి సమాధానం చెప్పాలే గాని దాడులు కాదన్నారు. ఈసీ, పోలీసులు తమ పనులు వారు ఖచ్చితంగా చేస్తే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవని, ప్రజలు సమయమనం పాటించాలని, నెలరోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు.

ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం అందించాలి

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



మద్దిరాల : పోలుమల్ల గ్రామంలో ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మద్దిరాల : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా హ్యాట్రిక్ విజయం అందించి ఆశీర్వదిస్తే నియోజకవర్గంలో మిగిలిన పనులను పూర్తి చేసి అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గోరెంట్ల, చౌళ్లతండా, పోలుమల్ల గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గోరెంట్ల గ్రామంలో ఎమ్మెల్యే బొడ్రాయి వద్ద కొబ్బరికాయ కొట్టి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి మాట్లాడారు. గతంలో కూడా ఈ గ్రామ ప్రజల ఆశీర్వాదం తనకు ఉందని, అలానే ఇప్పుడు కూడా వచ్చే ఎన్నికల్లో మీ ఆశీర్వాదం తనపై ఉంచాలన్నారు. తెలంగాణ సంపదను మనం పెంచుకోవాలి దానిని ప్రజలకు పంచుకోవాలనే ఉద్దేశంతో మూడోసారి ఆశీర్వదిస్తే రూ.5వేల పింఛన్ ఇస్తామని, రైతు బంధు ఎకరానికి రూ.16వేలకు పెంచుకుందామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని అన్నారు. గృహలక్ష్మి పథకం కింద మండలంలో 2200 దరఖాస్తులు రాగా అందులో 500 దరఖాస్తులు వివిధ కారణాలతో తొలగించామని, మిగతా 1700 మందిలో ఈ సంవత్సరం 300 మందికి ఇవ్వనున్నట్లు తెలిపారు. మిగిలిన వారికి కూడా దఫాలుగా ఇస్తామన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ శోభన్‌బాబు, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు దామెర్ల వెంకన్న, లౌవుడ్యా వెంకన్న, మల్లు కపోతంరెడ్డి, గుడ్ల వెంకన్న, కన్న వీరన్నగౌడ్, ఆకుల ఉప్పలయ్య, తీగల వెంకన్న, నేండ్రా మల్లారెడ్డి, ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న, ఏలాటి ఉమా మల్లారెడ్డి, పాతూరి లింగారెడ్డి, రావుల వెంకన్న, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గోరెంట్ల గ్రామంలో స్వల్ప ఉద్రిక్తత..

ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మండల పరిధిలోని గోరెంట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడుతున్న తరుణంలో గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పాల్వాయి కవిత, బద్దం వంశీ, శ్రీధర్, మల్లేష్ గ్రామంలో ఎన్ని గృహలక్ష్మి ఇళ్లు ఇచ్చారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది.

గాదరి కిశోర్‌ను గెలిపించాలి

తుంగతుర్తి : మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుండగాని రాములుగౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అన్నివర్గాల ప్రజలకు చేరాయన్నారు. అనంతరం బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అలాగే 29న తిరుమలగిరిలో జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోలపాక పరమేష్, మాజీ ఎంపీటీసీ దుర్గయ్య, గుండగాని శ్రీనివాస్, కుశలవరెడ్డి, శ్రీహరి, ప్రవీణ్, వీరన్న యాదగిరి, సురేష్, సోమయ్య, రమేష్, మల్లేష్, సూర్యప్రకాష్, చంద్రయ్య, నాగమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం పట్టణంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

బస్సు యాత్రను విజయవంతం చేయాలి




మాట్లాడుతున్న మండారి డేవిడ్‌కుమార్

నాగారం : అవినీతి, నియంతృత్వ దోపిడీ పాలన చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో నేడు నియోజకవర్గంలో చేపడుతున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ కోరారు. గురువారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు 9సంవత్సరాలుగా అధికారంలో ఉండి ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ రైతాంగాన్ని, నిరుద్యోగులను, కార్మికులను మోసం చేస్తున్నాయన్నారు. బీజేపీ మత విద్వేశాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నాయని, బీజేపీ కోటి ఉద్యోగాలు, బీఆర్ఎస్ లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేశాయన్నారు. రానున్న ఎన్నికల్లో రెండు పార్టీలను ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. బస్సు యాత్రలో మాజీ జస్టిస్ చంద్రకుమార్, ఐఏఎస్ ఆకునూరి మురళి, ప్రొఫెసర్ వినాయకరెడ్డి, శ్రీనివాస్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జైవి.చలపతిరావు, సీపీఎం, సీపీఐ, ఎంసీపీఐలతో పాటు విప్లవ సంఘాల పార్టీ నాయకులు పాల్గొంటారని అన్నారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఐఎస్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలేబోయిన కిరణ్, పొరడ్ల దశరథ, సోమన్న, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి 'పిడమర్తి' పరామర్శ

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు ఆకారపు పద్మశ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో అతడిని గురువారం ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ పిడమర్తి రవి జాజిరెడ్డిగూడెంలో పరామర్శించారు. ఆయన వెంట మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

తిరుమలగిరి మార్కెట్‌కు 19625 బస్తాల ధాన్యం రాక



తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం రాశులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డుకు 19625 బస్తాల ధాన్యం వచ్చినట్లు మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ గురువారం తెలిపారు. మార్కెట్లో ధాన్యానికి గరిష్టంగా క్వింటాళ్‌కు రూ.1934, కనిష్ఠంగా రూ.1720 ధర పలికినట్లు తెలిపారు. ఈ సీజన్‌లో మార్కెట్‌కు అత్యధిక ధాన్యం రావడంతో మార్కెట్లో ధాన్యం రాశులతో కళకళలాడింది.

పట్టణ అభివృద్ధిని చూసి ఎన్నికల్లో గెలిపించాలి



సూర్యాపేట : ప్రచారంలో పాల్గొన్న మంత్రి సతీమణి సునీత, మహిళా కార్యకర్తలు



సూర్యాపేటరూరల్ : రామ్లాతండాలో మహిళ కాళ్లు మొక్కి ఓటు అభ్యర్థిస్తున్న జెడ్పీటీసీ

సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలో 2014కు ముందు ఉన్న పరిస్థితి నేటి పరిస్థితిని ప్రజలు అవగతం చేసుకుని అభివృద్ధికి ఓటేసి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని మూడోసారి గెలిపించాలని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి, ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గుంటకండ్ల సునీత అన్నారు. గురువారం పట్టణంలోని 33వ వార్డులో బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను ఆమె విడుదల చేసి ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాము ఏ ఇంటికి వెళ్లినా మంత్రి జగదీష్‌రెడ్డి చేసిన అభివృద్ధిని గురించి ప్రజలు చెబుతున్నారని, మూడోసారి కూడా ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని ఎన్నో హామీలు అమలు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రజలకు ఇంకా చేయాల్సింది ఎంతో ఉందని రెట్టింపు సంక్షేమ పథకాల మేనిఫెస్టోతో ప్రజల్లోకి వెళ్తుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి జగదీష్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మోరిశెట్టి సుధారాణి, కొండపల్లి భద్రమ్మ, కోఆప్షన్ సభ్యురాలు బత్తుల ఝాన్సీ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు, 33వ వార్డు ఇన్‌చార్జ్ మీలా వంశీ, మహిళా నాయకురాళ్లు ఎస్కే సల్మామస్తాన్, చనగాని అంజమ్మ, రాచూరి రమణ, దండు రేణుక, సారంగుల కరుణశ్రీ, ఢిల్లీ పావని, సారగండ్ల మాణిక్యమ్మ, విజయనాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని భారీ మెజార్టీతో గెలిపించాలి

సూర్యాపేటరూరల్ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి జగదీష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ జీడీ భిక్షం కోరారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మేనిఫెస్టోను మండలంలోని రామ్లాతండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వాంకుడోతు స్వప్న, గ్రామ శాఖ అధ్యక్షుడు వాంకుడోతు సేవానాయక్, వాంకుడోతు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

పెన్‌పహాడ్ : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ అనిత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అనంతారం, భక్తాళాపురం, దోసపహాడ్ గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మంత్రి జగదీష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, మామిడి అంజయ్య, నాగార్జున, దంతాల వెంకన్న, చిట్టెపు నారాయణరెడ్డి, దండెంపల్లి సత్యనారాయణ, నల్లపు రాంమ్మూర్తి పాల్గొన్నారు.

ఇంటింటికి బీఆర్ఎస్ మేనిఫెస్టో వివరించాలి

ఆత్మకూర్ (ఎస్) : బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను ఇంటింటికి వివరించాలని జెడ్పీ వైస్‌చైర్మన్ వెంకట్ నారాయణగౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నెమ్మికల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి తెలియజేయాలన్నారు. ప్రజలు అభివృద్ధికి పట్టంకట్టి జగదీష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు తోడు నరసింహారావు, ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గంపల సతీష్, ఎంపీటీసీ ఎడవెల్లి ముత్తయ్య, సీనియర్ నాయకులు మర్ల చంద్రారెడ్డి కన్నయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్ (ఎస్) : బీఆర్ఎస్ మేనిఫెస్టో కరపత్రాలు చూపుతున్న నాయకులు

బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

చివ్వెంల(సూర్యాపేట) : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టే పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ధరావతు కుమారి బాబునాయక్, వైస్‌ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డి, జెడ్పీటీసీ భుక్యా సంజీవ్‌నాయక్, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : భక్తాళాపురంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం, నాయకులు



చివ్వెంల(సూర్యాపేట) : మండల కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం



సూర్యాపేట : 45వ వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు

సూర్యాపేట : అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయమని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట ఎమ్మెల్యేగా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని గెలిపించాలని 45వ వార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గండూరి పావని కృపాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ అన్నారు. గురువారం పట్టణంలోని విద్యానగర్ 45వ వార్డులో ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ఓటర్లకు వివరించారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే ఆసరా పెన్షన్‌ను రూ.5016కు పెంచుతుందని, ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ సయ్యద్ సలీం, బండారు రాజా, నూకల వెంకటరెడ్డి, ఎంవీఎల్, రాచకొండ శ్రీనివాస్, ఎండీ రషీద్, బజ్జూరి శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, వెంపటి శభరినాథ్, కస్తూరి నవీన్, మేడిగ ఉమ, ఉప్పల మంజుల, కల్లెట్లపల్లి శైలోజ, సముద్రాల అఖిల, కుక్కడపు భిక్షం, సంగిశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



గునగంటి లింగయ్య, అధ్యక్షుడు

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలో యంగ్ స్టార్ యూత్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ఆత్మకూర్ (ఎస్) గ్రామ అధ్యక్షుడిగా గునగంటి లింగయ్య, ఉపాధ్యక్షుడిగా కోడూరు రామకృష్ణ, కార్యదర్శిగా గునగంటి సతీష్, సంయుక్త కార్యదర్శిగా కోడూరు ఉపేందర్, కోశాధికారిగా ఉప్పుల శ్రీను, కార్యనిర్వాహకులుగా గునగంటి మహేష్, సలహాదారుడిగా ఉప్పుల సైదులుతో పలువురిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కలిసికట్టుగా పనిచేయాలి



కాంగ్రెస్‌లోకి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న డీసీసీ ఉపాధ్యక్షుడు యోగానందచారి

అర్వపల్లి : కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి అన్నారు. మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో గురువారం వార్డు సభ్యురాలు వల్లెపు రామక్క, నాయకులు వల్లెపు వెంకన్న, శ్రీను, సైదులు, నెల్లుట్ల సైదులు, మంజుల, సతీష్, సందీప్, దూదిగామ కృష్ణతో పాటు కొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కుంటిగొర్ల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బన్నారి ఉపేందర్, భాషపోలు శ్రీనివాస్, మందడి పూర్ణచంద్రారెడ్డి, బొరోజు ఉపేందర్, నెల్లుట్ల సురేష్, వల్లపు సాయిలు, కన్నెబోయిన ఉపేందర్, భాషపోలు ఉపేందర్, కుంటిగొర్ల నవీన్, ఆడెపు కృష్ణ, మర్యాద ఉమేష్, గోళ్ల వెంకన పాల్గొన్నారు.

నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం ఖాయం

తిరుమలగిరి : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎలోజు నరేష్ అన్నారు. గురువారం మండలంలోని మామిడాల గ్రామంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం బూత్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అంబేద్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్, కుర్ర శ్రీను, లింగయ్య, అబ్బాస్, యాకన్న, శేఖర్‌రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

భౌతిక దాడులకు పాల్పడటం సరికాదు

నూతనకల్ : ఎన్నికల ప్రచారంలో ప్రశ్నించే వ్యక్తులపై బీఆర్ఎస్ కార్యకర్తలు భౌతిక దాడులకు పాల్పడటం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్దిరాల మండల పరిధిలోని గోరెంట్ల, అర్వపల్లి మండలంలోని పేరబోయినగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను సమస్యలపై ఆయా గ్రామాల్లో నిలదీసిన ప్రజలపై బీఆర్ఎస్ కార్యకర్తలతో పాటు పోలీసులతో దాడి చేయించడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ పథకాలైన దళితబంధు, గృహలక్ష్మి పథకాలు అర్హులకు అందించకుండా తమ ఇష్టానుసారంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యాకర్తలకు కేటాయించడంతో ఆగ్రహించిన ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం దారుణమన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, తీగల గిరిధర్‌రెడ్డి, నకిరేకంటి మధు, మేడిపల్లి అశోక్, బొడ్డుపల్లి అంజయ్య, నెల్లుట్ల మహేష్, కట్ట మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.